# అవసరానికో రేడియో



మల్లాది వెంకట కృష్ణమూర్తి

సభాపతికి ఆ ట్రాన్సిస్టర్ రేడియో అంటే ప్రాణం. కారణం అది అతనింట్లోని అత్యంత విలువయిన వస్తువని కాదు. అలాంటిది మరొకటి దొరకని అరుదయినదని కూడా కాదు. తనకి నచ్చే హాబీ ద్వారా సంపాదించిన మొదటి వస్తువది.

సభాపతి నటుడు.

స్టేజ్‌మీద కాదు, రేడియోలో.

అతని కంఠం గంభీరంగా వుంటుంది. ఎవరో చెప్తే రేడియోలో ఆడిషన్ టెస్ట్‌కి వెళ్లాడు. దాంట్లో సభాపతిని విజయం వరించింది. సభాపతి పేరు, చిరునామా ఆలిండియా రేడియోలో నమోదుఅయ్యాయి.

తరచు వాళ్ళు ప్రసారంచేసే నాటకాల లోని పాత్రలని పోషించడానికి సభాపతికి కాంట్రాక్ట్ వస్తూంటుంది. అయిదారు నాటకాలలో ఆ విధంగా నటించాడు.

రేడియో స్టేషన్ వాళ్ళు ప్రతిఫలంగా ఇచ్చే చెక్కులని ఆబిడ్స్‌లోని ఓ మార్వాడి దగ్గర అర్థరూపాయికి డిస్కౌంట్ ఇచ్చి కేష్ చేసుకునేవాడు, అతనికి బేంక్ ఎకౌంట్ లేకపోవటంతో.

ఆ డబ్బుని సభాపతి భార్య ఇంట్లో అవసరాలకి వాడకుండా పోపుల పెట్లో దాచేది. అయిదారు నాటకాలు ప్రసారంఅయ్యేక రెండువందల నలభై దాకా పోగయ్యాయి ఆ విధంగా.

సెక్రెటేరియట్‌లో గుమాస్తాగా పని చేస్తున్న సభాపతి జీతం బొటాబొటిగా సరి పోతుంది నెలంతా ఇల్లు గడవడానికి.

సభాపతి భార్య, తన భర్త రేడియో నాటికలకి తన గొంతు అరువిచ్చి సంపాదించిన డబ్బుతో ఓ రోజు అబిడ్స్‌కి వెళ్లి ఓ రేడియో షాపులో ట్రాన్సిస్టర్ ఒకటి కొన్నది.

సభాపతి ఆఫీస్‌నించి ఇంటికి వచ్చాక దాన్ని చూసి ఆశ్చర్యపడ్డాడు. సంగతి తెలిసాక సంతోష పడ్డాడు. భార్య తెలివికి ప్రశంసించాడు.

సభాపతికి, అతని భార్యకి ఆ తర్వాత ఆ ట్రాన్సిస్టర్ ఇంట్లో చాలా విలువయిన ముఖ్య వస్తువు అయింది.

భర్త ఇంట్లో లేని సమయంలో కాల క్షేపానికి సభాపతి భార్యకి అది విలువయినది.

తను రేడియో స్టేషన్‌లో సంపాదించిన ఆ ట్రాన్సిస్టర్‌మీద సభాపతికి సెంటిమెంట్ విలువ ఏర్పడింది.

ఒక విధంగా అది వాళ్లిద్దరినీ ఇంకా దగ్గర చేసింది.

రోజూ రాత్రి భోజనాలయ్యాక, లైటు ఆర్పేసి చీకటిలో ఆ ట్రాన్సిస్టర్ లోంచి వచ్చే పాటలని ఇద్దరూ నిశ్శబ్దంగా మంచం మీద పడుకుని వింటూండటం అలవాటుగా మారింది. ఆ నిశ్శబ్దం, చీకటి, పాటలు మానసికంగా ఇద్దరినీ దగ్గర చేసాయి. లేకపోతే ఆ సమయంలో సభాపతి పేపర్ లేదా పుస్తకాలు చదువుకునేవాడు. అతని భార్య పక్కింటి వాళ్లతో కబుర్లు చెప్పడానికి వెళ్లేది.


అలాంటి చరిత్రగల ఆ ట్రాన్సిస్టర్ రేడియో మాయమవడం ఆ దంపతులిద్దరికీ

డా॥ పి. వి. కె. రావ్ B. A.,
వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్స్‌స్పెషలిస్ట్.

వివాహము వాయిదా వేయ నవసరం లేదు. హస్త ప్రయోగం, నరముల బలహీనత, శీఘ్ర స్ఖలనములకు ఆయుర్వేద చికిత్స.
పోస్టు ద్వారా చికిత్స కలదు
రావూస్ క్లినిక్,
టి. బి. రోడ్, తెనాలి,
ఫోన్ : 700 — 1010

దేహపుష్టికి ఆరోగ్యానికి
పండిత-డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

బనియన్లు డ్రాయర్లు


సంతానము, గర్భాశయవ్యాధులు, సుఖప్రసవము, సెక్స్ అంతరంగిక సమస్యలు, మొలలు, చర్మవ్యాధులకు అనుభవచికిత్స.
పోస్టుద్వారాచికిత్సకలదు.

డా. యస్. సరోజినీ దేవి
డా. వి. మధు
[సెక్స్ స్పెషలిస్ట్]
సరోజ నర్సింగ్ హోమ్
H. O. శ్రీనివాసమహల్, గణపతిరావురోడ్, విజయవాడ—1.
బ్రాంచి: జిన్నాటవర్, శిలంవారివీధి, గుంటూరు 1
తెనాలి, నరసరావుపేట, పిడపాడురోడ్.

# అవసరానికో రేడియో

తీరని లోపం అయింది.

అంత తేలికగా తనింట్లో దొంగతనం జరగడం సాధ్యం అని ఎన్నడూ అనుకోలేదు సభాపతి.

ఆ రోజు వుదయం వార్తలు విన్నాక వీధి తలుపు దగ్గరికి వేసి స్నానం చేయడానికి లోపలికి వెళ్ళాడు సభాపతి. వెళుతూ ట్రాన్సిస్టర్‌ని ఆర్పేసాడు.

వంటగది వెనకాలే.

అతని భార్య చాటలో బియ్యం పోసుకుని ఏరుతోంది. వీధి గుమ్మం దగ్గర పక్కింటి పిల్లలు ఆడుకుంటూనే వున్నారు.

పావుగంటలో స్నానం ముగించి, హేంగర్‌కి వేలాడుతున్న బట్టలు తొడుక్కున్నాడు.

మళ్ళీ ముందుగదిలోకి వచ్చాడు.

తను ఇందాక దగ్గరకి వేసిన ముందు గది తలుపులు బార్లా తెరచివుండటం వెంటనే గమనించలేదు సభాపతి. ట్రాన్సిస్టర్ కోసం చూస్తే లేదు.

వంటగదిలోకి వెళ్ళాడు భార్య తీసిందేమో నని. లేదు.

బెండకాయలు తరుగుతోంది.

"ట్రాన్సిస్టర్ ఏది?" అడిగాడు.

"నాకేం తెలుసు? మీరే వింటున్నారుగా!"

"స్నానానికి వెళుతూ ఆపేసి వెళ్ళాను. ముందు గదిలో లేదే?"

ఇద్దరూ ఇల్లంతాచూసారు. కనబడలేదు.

ప్రక్కింటివాళ్ళు అలా ఎప్పుడూ తీసుకెళ్ళపోయినా, వాళ్ళు తీసారేమోనని అడిగింది సభాపతి భార్య.

వాళ్ళూ తియ్యలేదు. ఏమైంది ?

అర్థం కాలేదు భార్యాభర్తలిద్దరికీ.

దొంగతనం జరిగివుండాలని నిర్ధారణ చేసుకున్నారు. ఆఫీస్‌కి వెళ్లబోతూ, ఆలోచనవచ్చి పొరబాటున బాత్‌రూంలోకి తీసుకెళ్ళాడేమో నని చూసాడు సభాపతి. అక్కడా లేదు.

ఆఫీస్‌కివెళుతూ పోలీస్‌స్టేషన్‌లో రిపోర్ట్ ఇచ్చాడు సభాపతి.

సబ్ ఇన్‌స్పెక్టర్ అడిగిన ప్రశ్నేకి సరయిన సమాధానాలు చెప్పలేకపోయాడు సభాపతి. ఆ దొంగ ఎవరో చూడలేదు. ఎవరూ చూడలేదు నిజానికి.

ఎలా పోయిందో, ఎవరు దొంగో కూడా అర్థం కాలేదు. దంపతులిద్దరూ బాధ పడ్డారు. మళ్ళీ ట్రాన్సిస్టర్ కొనాలంటే చాలా నెలలు పడుతుంది. తను రేడియో స్టేషన్‌లో అనేక నాటకాలకి, రికార్డింగ్ రూంలో అరగంట నాటకానికి దాదాపు గంట స్వరసేవ వద్ద అవస్థకి ప్రతిఫలంగా వచ్చిన ఆ వస్తువు పోవడం సభాపతిని బాగా బాధించింది.

ఎక్కువకాలం కాదు.

అయిదు వారాల తర్వాత సభాపతి పేరున ఓ రిజిష్టర్ కవరు వచ్చింది పోస్ట్‌లో. ఆఫీస్ నించి ఇంటికి వచ్చాక దాన్ని చింపి వుత్తరం బయటకి తీశాడు.

ఉత్తరానికి నూటఇరవై రూపాయలు — ఒక వందరూపాయల నోటు, ఒక ఇరవై రూపాయల నోటు గుండుసూదితో గుచ్చబడి వున్నాయి. ఆ నోట్లతోబాటు ఓ ఎర్రరంగు రసీదు కూడా గుచ్చబడి వుంది వుత్తరానికి.

ఆ లెటర్ ఇంగ్లీష్‌లో టైప్ చేయబడి వుంది. పంపిన వారి సంతకం లేదు.

"సభాపతి గారికి,

రసీదు, డబ్బు జత చేస్తున్నాను. నేను మీ ఇంట్లో దొంగిలించి లాకట్టు పెట్టిన మీ ట్రాన్సిస్టర్‌ని వెంటనే ఈ డబ్బు ఉపయోగించి విడిపించుకోండి. రసీదు మీద మార్వాడీ చిరునామా వుంది. వడ్డీతో సహా నూటఇరవై సరిపోతుంది.

అవసరం నాచేత ఆ పని చేయించింది. తప్పలేదు. మీకు కలిగించిన అసౌకర్యానికి మన్నించండి. మీలాంటి మధ్యతరగతి వాళ్ల ఇళ్లలో అరుదుగా అవసరానికి దొంగతనం చేసినా, తిరిగి ఈ విధంగా వాళ్ల వస్తువులవి వాళ్లకి ముట్టచెప్పటం నా కలవాటు. నిన్ననే ఓ ఇన్‌కంటాక్స్ ఆఫీసర్ ఇంట్లో ఇంపోర్టెడ్ కెమేరా దొంగిలించ గలిగాను !"

ఉత్తరం చదివి వంటగదిలోని భార్య దగ్గరకి పరిగెత్తాడు సభాపతి.

తెలుగు పుస్తకములు
దైవ ఉపాసనలు .......... రు.15
వివిధ సాధన రహస్యాలు .......... రు.10
మంచిమంచి పత్తేదారు కథలు .......... రు. 9
సంపదవృద్ధి రహస్యాలు .......... రు.10
కాలము సూత్రాలు .......... రు.10
ప్రకృతివైద్యము (అన్నిరోగములకు) .. రు.16
గర్భనిరోధక సూత్రాలు (బొమ్మలతో) .. రు.10
స్వప్నవివరాలు (గూఢ అర్థాలతో) .. రు. 9
సంపాదన సూత్రాలు (చిన్న పరిశ్రమలు) రు.10
500 రోగములు నివారణకు మందులు .... రు.30
4 పుస్తకములకు పోస్టేజి ఉచితం
అడ్వాన్సు రు. 2.00 పంపిన వారికి VPP పంపబడును
ఉషా బుక్ సెంటర్
గాంధీనగరం, తాడేపల్లిగూడెం-1 A.P